విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 223 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



### కుంభమేళాకు హాజరైన

## రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది

ప్రయాగరాజ్,
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం -మిగతా 3 లో



## పరీక్షలే సర్వస్వం కాదు..

- మనం రోబోలం కూడా కాదు
- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,
తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.‘బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది.
-మిగతా 3 లో

### ఇందిరమ్మ ఇళ్లకు

# ఉచిత ఇసుక

**తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు**



- పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలి
- ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్,
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. -మిగతా 3 లో



## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

కరీంనగర్,
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల -మిగతా 3 లో

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన

## బీఆర్ఎస్, బీజేపీ

- ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు
- టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్,
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా -మిగతా 3 లో



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

- సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్
- మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,
భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం -మిగతా 3 లో



## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

- నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి
- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

హైదరాబాద్,
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, -మిగతా 3 లో



## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

- కాశీలో పెరిగిన వాహనాల రద్దీ
- పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు

వారణాసి
మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. రోజులు గడుస్తున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు.. కాశీ, అయోధ్యలకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడి విపరీతంగా పెరుగుతుండడంతో కాశీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. -మిగతా 3 లో

### తెలంగాణలో ఏడాదిగా

# కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు



నారాయణపేట,
తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన -మిగతా 3 లో

# కుంభమేళా నిర్వహణలో యోగి విఫలం

**-సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ విమర్శలు**



**లక్నో,ప్రజా స్వేచ్ఛ**
అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు అధికార ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యోగి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రయాగ్‌రాజ్ ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటం లేదన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజలకు ఆకలిదప్పులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడంతో భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన దృశ్యాలను అఖిలేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలమయినప్పుడు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పిస్తారు. అదేవిధంగా అసమర్థులు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా కుంభమేళా వైఫల్యాన్ని విశ్లేషించి.. ప్రజలు సమర్థుడైన వ్యక్తికి పరిపాలనా బాధ్యతలు అప్పచెప్పాలి' అని పేర్కొన్నారు.

# నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్



**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**
పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహా అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికడాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# తిరుపతి లడ్డూ కేసులో సిట్ దూకుడు

**-రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు**
**-ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని ఆరోపణ**



**తిరుమల,ప్రజా స్వేచ్ఛ**
తిరుమల కల్తీ నెయ్యి సరఫరా కేసు విచారణలో సిట్ వేగం పెంచింది. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను వెల్లడించింది. నిన్న అరెస్టు చేసిన నలుగురినీ ఏ-2 నుంచి ఏ-5గా చేర్చింది. అలాగే, ఏ-8గా వైష్ణవి డెయిరీ సీఈవో సబల్ షమీముల్లాఖాన్‌ను పేర్కొంది. అయితే, ఈ కేసులో ఆధారాలను చెరిపివేసేందుకు నిందితులు తమ ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ వెల్లడించింది. పైగా, ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపారని సిట్ వెల్లడించింది. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకున్నా ఈ రెండు డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరు మీద తితిదేకు ఇచ్చాయనీ.. కమిషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ అందించిన నెయ్యిని తితిదేకు చేరవేశాయని పేర్కొంది. నిందితులు విచారణకు సహకరించలేదని తెలిపింది. మరోవైపు, ఈ వ్యవహారంలో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్న సిట్.. కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉంది. నిన్న అరెస్టు చేసిన నలుగురు నిందితులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది.

# బందీలకు హమాస్ చిత్రహింసలు

**-నెలల తరబడి ఆహారం లేకుండా చేశారు**
**-ఇదంతా చూస్తుంటే సమనం నశిస్తోందన్న ట్రంప్**



**వాషింగ్టన్,ప్రజా స్వేచ్ఛ**
హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అమలుచూస్తుంటే సహనం నశిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. బందీలను హోలోకాస్ట్ బాధితులతో పోల్చారు. హమాస్ విడుదల చేస్తున్న ఇజ్రాయెలీ బందీలను చూస్తుంటే మనసు చలించిపోతుందని అన్నారు. బందీలు నెలలతరబడి ఆహారం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నట్లు కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ చూస్తూ తాము ఎంతకాలం సహనంతో ఉంటామో తెలియట్లేదని
పేర్కొన్నారు. హమాస్‌లో 491 రోజులు బందీలుగా ఉండి తాజాగా విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీలు ఎల్ షరాబీ(52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్ లెవీలు పూర్తిగా బలహీనంగా కనిపించడంతో వారి కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బందీలుగా మారకముందు, తరువాత వారికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వాటిపై ట్రంప్ స్పందిస్తూ గాజాను స్వాధీనం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తమ ఆధ్వర్యంలో దానిని పునర్ నిర్మించే బాధ్యత ఇతరులకు అప్పగిస్తామన్నారు. అయితే అంతిమంగా గాజాను తాము స్వాధీనం చేసుకోవాలనుకుంటు న్నామన్నారు. హమాస్ తిరిగి బలపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే దీని కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. బందీల పరిస్థితిపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. వారి బలహీనమైన, చిక్కిపోయిన శరీరాలను చూసి తాను దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని అన్నారు. వారి పరిస్థితి తనను ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాజా కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య బందీల మార్పిడి కొనసాగుతోంది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800కు పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది. గాజాను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మండిపడ్డారు. గాజాను పూర్తిగా ఖాళీ చేయించి.. దానిని 'రివేరా ఆఫ్ మిడిల్ ఈస్ట్'గా మార్చాలని ట్రంప్ కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఒక ప్రాంతంలోని ప్రజలను ఇతర ప్రాంతాలకు వెళ్లిపోమని శాసించడం సరైన చర్య కాదని..అంతర్జాతీయ చట్టాలకు అది విరుద్ధమన్నారు. ఇదంతా ట్రంప్ ఎలా చేయబోతున్నారో వేచి చూస్తామని పేర్కొన్నారు.

# పాక్ అమన్-2025 యుద్ధ విన్యాసాలు

**చైనా పాల్గొనడంపై భారత్ ఆందోళన**



**లాహోంప్రజా స్వేచ్ఛ**
పాక్ చేపట్టిన అమన్-2025 యుద్ధ విన్యాసాల్లో తాజాగా చైనా కూడా భాగమైంది. హిందూ మహా సముద్రంలో చైనా బలోపేతం అవుతున్న వేళ ఈ పరిణామాలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఫిబ్రవరి 7-12 వరకు జరిగే ఈ విన్యాసాల్లో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి. వీటిల్లో అమెరికా జపాన్, ఇటలీ, మలేషియా సహా చైనా వంటి దేశాలు ఉన్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్, హెలికాప్టర్, మెరైన్ దళాలు దీనిలో పాల్గొన్నాయి. వీరితోపాటు చైనాకు చెందిన సీనియర్ మిలిటరీ అధికారులు హాజరయ్యారు. హిందూ మహాసముద్రంలో యాంటీ పైరసీ ఆపరేషన్లను నిర్వహించడం, సముద్రమార్గాల సంరక్షణ కోసం వీటిల్లో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటీవలే మత్స్య పరిశోధన పేరిట చైనాకు చెందిన రెండు భారీ నౌకలు అరేబియా సముద్రం లోకి ప్రవేశించాయి. వీటిని లాన్‌హై 101, 201గా గుర్తించారు. ఈ విషయాన్ని ఓపెన్ ఇంటెలిజెన్స్ నిపుణుడు డామియన్‌సైమన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మారిటైమ్ ఇంటెలిజెన్స్ సేకరణ కోసమే బీజింగ్ వీటిని పంపినట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ నౌకలు తమ మత్స్యకారుల బోట్లకు అదే సమయంలో మిలిటరీకి అవసరమైన సమాచారం సేకరిస్తున్నట్లు భావిస్తున్నారు. ఈ నౌకలకు మాల్దీవుల్లోని చైనా అనుకూల ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలుస్తోంది. లాన్ హై 101లో అండర్ వాటర్ డ్రోన్లు, రిమోట్ వెస్సల్స్ కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇవి సముద్రగర్భాన్ని మ్యాపింగ్ చేయగలవని చెబుతున్నారు. ఇప్పటికే చైనా ఫిషింగ్ బోట్లను రానీయకూడదని పాకిస్థాన్, శ్రీలంకలోని మత్సకారులు ఆందోళనలు కూడా చేశారు.

# బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

**-బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**
**-అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత**



**జగిత్యాల,ప్రజా స్వేచ్ఛ**
ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పోలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు..

(మొదటి తరువాయి)

అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

(మొదటి తరువాయి)

తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

(మొదటి తరువాయి)

దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

(మొదటి తరువాయి)

ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

(మొదటి తరువాయి)

ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

(మొదటి తరువాయి)

ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

(మొదటి తరువాయి)

పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకి ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

(మొదటి తరువాయి)

హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

(మొదటి తరువాయి)

మరోవైపు, రైళ్లలో సీట్లు దొరకకపోవడంతో ప్రయాణికులు లోకో పైలట్ ఉండే ప్రాంతాల్లో కూర్చునే ప్రయత్నం చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో రైల్వేస్టేషన్ వెలుపల భక్తుల రద్దీ కారణంగా.. ఉత్తర రైల్వే ప్రాంతంలోని లఖ్‌నవూ డివిజన్ ఫిబ్రవరి 9 మధ్యాహ్నం నుంచి 14 అర్ధరాత్రి వరకు ప్రయాణికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహాకుంభ్‌లోని ఎనిమిది రైల్వే స్టేషన్లు ప్రత్యేక రైల్వే సేవలను అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. దాదాపు 200-300 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే. గంటల కొద్దీ యాత్రికులు వాహనాల్లోనే ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పుర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపుర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది.

# సంపాదకీయం

## మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బజ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జివిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

# ఎంతకాలం?



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష ఒక అంతులేని కథగా మారింది. తమను తాము సమర్థవంతంగా పాలించుకుని అభివృద్ధి చెందుతున్నందుకు "ఈ శిక్షను" ఇంకా ఎంతకాలం అనుభవించాలి? అసలు ఎందుకు అనుభవించాలి? అన్న ప్రశ్నలు దక్షిణాదిన కొంత కాలం క్రితం వరకు మందకొడిగా ఉండి, ఇటీవల ఉచ్ఛ స్వరంలో వినవస్తున్నాయి. గతంలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పలుమార్లు ఈ అంశం లేవనెత్తాయి. ఇందుకు కారణం నిధుల మళ్లింపు ఒకటి కాగా, కేంద్ర నిధుల్లో కోత రెండవది. ఈ అన్యాయాన్ని ఎదుర్కోవాలంటే దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి వచ్చి, ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని తాజాగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిల షించారు. కేరళ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో పాల్గొన్న రేవంత్‌రెడ్డి "అవసరమైతే నేనే నాయకత్వం వహిస్తా. దక్షిణాది రాష్ట్రాల ఐక్యత, అభివృద్ధి కోసం పోరాడుతా" అని స్పష్టం చేయడం గమనార్హం.


'భిన్నత్వంలో ఏకత్వం' మన దేశం గొప్పదనం. భిన్న భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నా.. మనదంతా ఒకే దేశం. కానీ దేశాన్ని ఏలుతున్న పాలకులు మాత్రం భిన్నత్వాన్ని అణచివేస్తూ, ఏకత్వానికి ముప్పు తలపెడుతున్నారు. ప్రాంతం, కులం, భాష, రాష్ట్రం ప్రాతి పదికన పోలరైజేషన్ చేస్తూ.. ఎన్నికల్లో లబ్ధి పొందుతున్నారు. సమాఖ్య స్ఫూర్తిని భంగపరుస్తున్నారు. వారికి నచ్చిన రాష్ట్రాలను అభివృద్ధి చేస్తూ.. నచ్చని వాటికి మొండిచెయ్యి చూపుతున్నారు. 'రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని, ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడు తుందని, దీనికోసం అవసరమైతే తానే చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను' అని అత్యంత కీలకమైన సందర్భంలో అవసరమైన ప్రతి పాదనను తెరపైకి తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి. చిత్తశు ద్ధితో దాన్ని ఆయన ఆచరణలో పెట్టినప్పుడే ఆయన మాటల మీద నమ్మకం కలుగుతుంది.

దక్షిణాది రాష్ట్రాల ఆదాయం ఎక్కువ. కానీ కేంద్రం వాటికి కేటాయించే నిధులు తక్కువ. ఉత్తరాది రాష్ట్రాల ఆదాయం తక్కువ, కానీ కేంద్రం వాటికి కేటాయించే నిధులెక్కువ. పన్నుల రూపంలో తెలుగు రాష్ట్రాలు కేంద్రానికిచ్చే ప్రతీ రూపాయిలో కేవలం 67 పైసలే వెనక్కి వస్తుంటే.. యూపీకి రూపాయికి రెండు రూపాయలు, బీహార్‌కు రూపాయికి రూపాయి చొప్పున వెళ్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న ఈ అన్యాయం ఏటేటా పెరుగుతూనే ఉంది. అదేమని అడిగితే%ా% స్వయంగా ప్రధాన మంత్రే పార్లమెంట్‌లోనే "మా పన్నులు, మా నిధులు అంటున్నారు. అదేమి భాష? దేశమంతా ఒకే శరీరం. ఏ భాగం పని చేయకున్నా అంగవైకల్యం ఏర్పడుతుంది. హిమాలయాల నీటిని, మరొక రాష్ట్రం బొగ్గును ఇతర రాష్ట్రాలకు ఇవ్వబోమంటే ఏమవుతుంది?" అంటూ ఎదురుదాడికి దిగిన సందర్భాలనేకం.

2014లో కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు బీజేపీ ప్రభుత్వం.. దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతూనే ఉంది. అది ప్రస్తుత బడ్జెట్ ద్వారా కూడా నిరూపితమైంది. ఇప్పటికే కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల హక్కుల కోసం, రావాల్సిన వాటాల కోసం గట్టిగా ప్రశ్నిస్తున్నారు. వారికి మరో రాష్ట్రం తోడైతే మంచిదే. దేశ జనాభాను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సూచనమేరకే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటిస్తే%ా% ఉత్తరాది రాష్ట్రాలు దాన్ని విస్మరించాయి. కానీ కేంద్రం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించడం వల్ల అప్పట్లో కుటుంబ నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు లబ్ధి పొందుతున్నాయి. అభివృద్ధి లక్ష్యాలను అందుకుంటున్న దక్షిణాది రాష్ట్రాలను జనాభా పేరుతో శిక్షిస్తారా?

దక్షిణాదికి నిధుల కేటాయింపు తగ్గిపోవడం మాత్రమే కాదు. 2026లో దక్షిణ, ఈశాన్య రాష్ట్రాలకు పార్లమెంటు ఉభయ సభల్లో సీట్ల సంఖ్యకూ కోతపడే ప్రమాదం పొంచిఉంది. అటు నిధులు, ఇటు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతే దక్షిణాదిపై కేంద్రం పెత్తనం మరింత శృతిమించడం ఖాయం. కేంద్రం ఇకనైనా జనాభా ప్రాతిపదికన కాకుండా పన్నుల వాటాగా రాష్ట్రాలకు నిధులు కేటాయించాలి. 75 ఏండ్ల గణతంత్రదేశంలో చిన్న చిన్న అవసరాల కోసం కూడా రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడాల్సిన దుస్థితి కొనసాగడం విచారకరం. రాష్ట్రాల ఆదాయ వనరులన్నీ కేంద్రం గుప్పిట్లో ఉండటమే దీనికి ప్రధాన కారణం. మరో పక్క గవర్నర్ల వ్యవస్థ సైతం రాష్ట్రాలపై కేంద్రం గుత్తాధిపత్యం సాధించటానికి పెట్టిన వ్యవస్థలా పనిచేస్తోంది. దక్షిణాదిపై వివక్షత చూపడమంటే ఇక్కడి ప్రజల సామర్థ్యం, కష్టించేతత్వం, పొదుపు, విద్య, సంస్కృతిని శిక్షించడమే. దక్షిణాదిన పాగా వేయాలని తహతహలాడుతున్న మతోన్మాద పార్టీని ఎదుర్కోవాలంటే ఈ పరిధిలోని రాష్ట్రాలు ఏకతాటిగా పోరాడాలన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆహ్వానించదగినవి.

# చరిత్రా, ఆ ప్రాచీన యశస్సు ఎవరిది?



పురావస్తు తవ్వకాలలో వెలుగు చూసిన కొత్త విషయాలను ప్రపంచానికి ఎవరు వెల్లడించాలి? తవ్వకాలు జరిపిన, పరిశోధనలను పర్యవేక్షించిన పురావస్తు శాస్త్రవేత్తలే కాదూ? 'చారిత్రక విభాత సంధ్యల మానవకథ వికాసం'పై కొత్త వెలుగులు ప్రసరించిన పురావస్తు శాస్త్ర ఆవిష్కరణను ఒక రాజకీయ నాయకుడు ప్రకటించడం అసాధారణ పరిణామం. అయితే నేటి భారతదేశంలో అదేమంత ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు సుమా! స్వాతంత్ర్యానికి పూర్వం లేదా నెహ్రూభారత్‌లో అయితే మౌలిక ప్రాధాన్యమున్న పురావస్తు విశేషాలను తొలుత ప్రముఖ అకడమిక్ జర్నల్స్‌లో, అదీ పురావస్తు శాస్త్ర పరిశోధనల్లో అనుభవజ్ఞులయిన విద్వజ్ఞుల నిశిత పరిశీలన, ఆమోదం అనంతరం మాత్రమే వెల్లడించేవారు. ఉదాహరణకు 1995లో ఉత్తరప్రదేశ్‌లో క్రీ.పూ.1800 %-% క్రీ.పూ.1000 మధ్య కాలం నాటి ఇనుప పనిముట్లు, బట్టీలు, ఇతర సామగ్రి పురావస్తు తవ్వకాలలో బయల్పడ్డాయి. ఆ కొత్త విశేషాలను మొట్టమొదట భారతీయ, విదేశీ పురావస్తు శాస్త్ర జర్నల్స్‌లో వెల్లడించారు. అదొక విసుగు పుట్టించే సుదీర్ఘ విద్యా విషయిక ప్రక్రియ.కాలం మారింది. ఇప్పుడు ఏదీ రాజకీయాలకు అతీతమైనది కాదు, అనర్హమైనది అంతకంటే కాదు. ఎన్నికల తరువాత ఎన్నికలకు సంసిద్ధమవడమే చరిత్ర గమనంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో పురావస్తు శాస్త్రాన్ని సైతం ఆ విద్వత్ క్షేత్ర కృషీవలులకు వదిలివేయడానికి మన రాజకీయవేత్తలకు మనసొప్పడం లేదు. మన దేశంలో హరప్పా నాగరికత విలసిల్లిన ప్రాంతాలలో ఒకటైన రఖిగర్హిలో పురావస్తు తవ్వకాలను హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఎలా పర్యవేక్షించారో గుర్తుచేసుకోండి. ఆ తవ్వకాల ద్వారా పురాణాలలో ప్రస్తావితమైన, అయితే భౌతికంగా అదృశ్యమైన సరస్వతీ నది జాడను కనుగొనేందుకు ఆయన ప్రభుత్వం ఎంతగా ఆరాటపడిందో మరి చెప్పాలా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అయోధ్యలో అభిరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఎంత ఆచారబద్ధంగా పాల్గొన్నారో చూశాం. మొగల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ కూల్చివేసిన ఒక దేవాలయం స్థలంలోనే బాబ్రీ మసీదును నిర్మించారని పురావస్తు తవ్వకాలతో సహా భారతీయ జనతా పార్టీ దశాబ్దాల పాటు శత విధాల చేసిన ప్రయత్నాల పరాకాష్ఠే అయోధ్యలో దశరథరాముడి ప్రతిమా ప్రతిష్ఠాపన. రాజకీయవేత్తల ఈ వైఖరినే తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ సైతం అనుసరిస్తున్నారు. 'మానవ ఇతిహాసంలో ఇనుప యుగం తమిళగడ్డపై ప్రారంభమయిందని ప్రపంచానికి చెప్పుతున్నా'నని గత నెల 24న 'సగర్వంగా, ఎనలేని సంతృప్తితో' ఆయన ప్రకటించడం ఆ వైచిత్రీ విన్యాసమే. తన ప్రకటనకు మద్దతుగా ఆయన రెండు కార్బన్ డేటింగ్ (రేడియో కార్బన్ సహాయంతో కాల నిర్ధారణ)తో సహా మూడు శాస్త్రీయ పరీక్షల ఫలితాలను రుజువులుగా చూపారు. మన దేశంలోని రెండు ప్రతిష్ఠాత్మక వైజ్ఞానిక పరిశోధనా సంస్థలు, అమెరికాలోని ఒక ప్రముఖ ప్రయోగశాల ఆ పరీక్షలను నిర్వహించాయి. తమిళనాడులోని మయిలదుంపరాయి, కిల్నామండి, శివగళై, ఆదిచనల్లూర్‌లలో జరిగిన పురావస్తు తవ్వకాలలో బయల్పడిన ఇనుప వస్తువులు క్రీస్తుపూర్వం మూడవ, నాల్గవ సహస్రాబ్దాలకు చెందినవని ఆ పరీక్షల్లో నిర్ధారితమయింది. తమిళ భూమికి లభించిన కొత్త కీర్తి కాంతుల గురించి తమిళనాడు పురావస్తు పరిశోధనల విభాగం 73 పేజీల మోనోగ్రాఫ్ నొకదాన్ని ప్రచురించింది. ఉత్తరప్రదేశ్‌లో ఇనుపయుగ ప్రదేశాలను కనుగొన్న రాకేష్ తివారీ (ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్)సహా పదిమంది పురావస్తు శాస్త్ర దిగ్గజాల అభినందన సందేశాలు ఆ పుస్తకంలో ఉన్నాయి. ఇతర స్వతంత్ర మదింపుల్లో ఆ మూడు పరీక్షల ఫలితాలు సరైనవని ధ్రువీకరణ అయితే మానవాళి ప్రాక్ చరిత్రను సరికొత్తగా రచించిన ఘనత తమిళనాడుకు సమకూరుతుంది. ప్రపంచానికి ఇంతవరకు తెలిసిన ఇనుపయుగ ప్రదేశాలు క్రీ.పూ. 2000 సంవత్సరానికి ముందువి కావు. తమిళనాడులో బయల్పడిన ఇనుపయుగ క్షేత్రాల కాలం క్రీ.పూ. 2953 %-% క్రీ.పూ.3345 సంవత్సరాల మధ్య నాటివి. తాజా ఆవిష్కరణలు ఇనుపయుగ ఆరంభం 5300 సంవత్సరాల క్రితానికి తీసుకువెళ్లాయి. స్టాలిన్ అభివర్ణించినట్టు తమిళనాడు చరిత్ర అతి ప్రాచీనత నిర్ధారణతో డిఎంకె అనివార్యంగా తమిళ అస్తిత్వం, స్వాభిమానం, అగ్రగామిత్వం గురించి మాట్లాడే హక్కు పూర్తిగా తమదే అని ఘంటాపథంగా ఘోషిస్తుంది. 2014లో కీలడిలో పురావస్తు తవ్వకాలతో ప్రారంభమైన అన్వేషణలకు పరాకాష్ఠగా తమిళనాడులో ఇనుపయుగ ఆవిష్కరణ జరిగింది. నరేంద్రమోదీ ప్రధానమంత్రిత్వం ఆరంభమైన కాలంలోనే తమిళనాడులో ఎడతెగని పురావస్తు అన్వేషణలూ ఆరంభమవటం యాదృచ్ఛికమే. అప్పట్లో బీజేపీ అజెండాలో సరస్వతీ నది జాడను కనుగొనడానికి అగ్ర ప్రాధాన్యముండేది.

# అంబేద్కర్ ఒక దార్శనీకుడు ఒక తత్వవేత్త.. ఒక ఆర్థిక వేత్త..





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అంబేద్కర్ సాబ్ రాజీనామా ప్రసంగం గురించి కొన్ని నెలల ముందు నేను రాసిన ఆర్టికల్ మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్నా. ప్రజల పట్ల, హక్కుల పట్ల నిబద్ధత ఒక నిజమైన నాయకుడికి ఎలా ఉంటుందో అర్థం అవుతుంది. ఈ తరం నాలుక మీద నరం లేని, వెన్నుపూస లేని మట్టి పాము నాయకులకి డాక్టర్ సాబ్ జీవితం ఒక సారి చూసి కనీసం ఆయనలో పావు వంతు అయినా ప్రజల పట్ల నిజమైన నిబద్ధత చూపిస్తారు అనుకుంటున్నా. ఇక చదవండి.

అంబేద్కర్ ఒక దార్శనీకుడు ఒక తత్వవేత్త.... ఒక ఆర్థిక వేత్త... మానవహక్కుల ఉద్యమానికి చుక్కాని.. దళిత, బహుజనుల అస్తిత్వ పోరాట యోధుడు.. రాజ్యాంగ నిర్మాత ఇలా చెప్పుకుంటూ పోతే కొన్ని వందల పేజీలు ఆయన గురించి మనం రాసుకుంటూ పోవచ్చు. ఇవన్నీ మనకు 1990 ల తర్వాత ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభం అయ్యింది. కానీ దానికి ముందు దేనికో అంబేద్కర్ గారి గురించి ఏ కొందరికో మాత్రమే తెలుసు. ఎందుకంత నిర్లక్ష్యం ప్రభుత్వాలకి. నేటికీ పాఠశాల దశలో అంబేద్కర్ గారి జీవితం గురించి చెబుతున్నారు కానీ ఆయన ఆశయాల గురించి చెప్పడం లేదు. నేటికి నిర్లక్ష్యానికి గురి అవుతున్నారు అంబేద్కర్ గారు. ఆయన రచనలను పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో విద్యా మరియు రాజకీయ వ్యవస్థ విఫలం చెందుతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి ఒకసారి స్వాతంత్ర్యం అనంతరం ఆయనకు సరైన స్థానం రాజకీయ ముఖచిత్రంలో కనిపించిందా? నిజంగానే మన మొదటి ప్రధాని ఆయనకు ఇవ్వాల్సిన సముచిత స్థానం ఇచ్చారా? చూస్తుంటే అందరికి ఇచ్చారు అనే అనిపిస్తుంది. కానీ ఎంత నిజం ఉంది దానిలో. అసలు న్యాయశాఖ మంత్రిగా ఆయన పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన సంవత్సరం లోపే దేనికి రాజీనామా చేశారు? ఎందుకు సంవత్సరం అన్నాను అంటే రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఆయన దాదాపు 1949 చివరి వరకు బాగా బిజీ గా ఉండటం జరిగింది. అసలు ఇంత చర్చకు కారణం అయిన హిందూ కోడ్ బిల్ లో ఏముంది? ఎందుకు ఆ బిల్లు విషయంలో సాక్షాత్తు దేశ అధ్యక్షుడు నుండి మంత్రుల వరకు అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారు? ఆయన మీద చూపిన నిర్లక్ష్యం, ప్రభుత్వ పనితీరు పై ఆయన సునిశిత పరిశీలన, హిందూకోడ్ బిల్ విషయంలో ప్రభుత్వం చేసిన సర్కస్, ఆయన పట్ల ప్రభుత్వ అధినేత మరియు సహచరుల ప్రవర్తన ఇవన్నీ ఎవరో చెప్పడం కాదు, పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ గారు మంత్రిగా తన చివరి రాజీనామా ప్రసంగంలో చెప్పుకున్నారు. ఆయన మాటల్లో ఆయన ఏమన్నారు అనే దానితో పాటు నా అభిప్రాయం జోడిస్తూ చెప్పడానికి ప్రయత్నిస్తాను.అంబేద్కర్ గారిని నెహ్రూ తన మొదటి కేబినెట్ లోనికి ఆహ్వానించడం స్వయానా అంబేద్కర్ నించి చాలా మందికి తీవ్ర ఆశ్చర్యం కలిగించింది ఆ రోజుల్లో. అంబేద్కర్ గారు సహజంగా కాంగ్రెస్ వైఖరికి మరియు కాంగ్రెస్ oppressed classes పట్ల చూపిస్తున్న సవతి తల్లి ప్రేమకి ఎప్పుడు వ్యతిరేఖంగా ఉండేవారు. తీవ్రంగా విమర్శలు చేసేవాళ్ళు. ఇక పూనా పాక్ట్ కి ముందు గాంధీ గారి రాజకీయ నాటకానికి అయితే కోపంతో వంద మంది మహాత్ములు పొయ్యినా నా ప్రజల హక్కుల జోలికి వస్తే మాత్రం ఊరుకొనేది లేదు అని తేల్చి చెప్పారు. కానీ గాంధీ గారి రాజకీయ క్రీడలో ఓడిన లేదా ఓడించబడిన ఆయన పూనా పాక్ట్ మీద సంతకం చెయ్యాల్సి వచ్చింది. ఏదైతే ఏముంది అంబేద్కర్ గారు కాంగ్రెస్ తో చేసిన పోరాటంతో కాంగ్రెస్ కి ఆయనకీ మధ్య చాలానే దూరం పెరిగింది. అలాంటి సమయంలో మొదటి ప్రధాని దగ్గర నించి ఇటువంటి ప్రతిపాదన సహజంగానే ఆశ్చర్యం కలిగించింది. కానీ స్వాతంత్ర్య అనంతరం నవభారత నిర్మాణంలో అంబేద్కర్ గారు తన పూర్తి సహకారం అందించాలి అన్న సంకల్పంతో ఆ ప్రతిపాదన అంగీకరించి భారత దేశ మొదటి న్యాయశాఖ మంత్రి గా నెహ్రూ గారి తొలి కేబినేట్ లో చేరారు. కానీ అంబేద్కర్ గారు చేరిన 4 సంవత్సరాలలో తాను రాజీనామా చేశారు. చేసే ముందు ఆయన చేసిన ప్రసంగంలోని ముఖ్య అంశాలు చూద్దాము. మొదటిగా ఆయన చెప్పిన కారణం పూర్తి వ్యక్తిగతం. కారణాలు చూద్దాం. Personal_reason కేంద్ర మంత్రి వర్గంలో విధానపరమైన నిర్ణయాల విషయంలో న్యాయశాఖ కి ఉన్న పరిధులు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే అంబేద్కర్ గారు ప్రధాని ముందు తాను ఏ విధంగా వైస్రాయ్ excutive కౌన్సిల్ లో లేబర్ మరియు C.P.W.D లాంటి శాఖలను సమర్ధవంతంగా పాలించింది వివరించడంతో ప్రధాని అంగీకారం తెలిపి ప్లానింగ్ డిపార్ట్మెంట్ create చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపి ఆ శాఖ ను అప్పగిస్తాను అని మాట ఇచ్చారు కానీ నిలబెట్టుకోలేదు ప్రధాని. ఎదురుచూసిన అంబేద్కర్ గారిని పట్టించుకోలేదు అంతే కాదు కొందరు మంత్రుల దగ్గర అదనపు శాఖలు ఉండి తీవ్ర ఒత్తిడి ఉండటం, పని చేస్తాను అన్న అంబేద్కర్ గారికి సరైన ప్రాతినిధ్యం కల్పించకపోవడం చూస్తుంటే ప్రధాని ఉద్దేశ్యాలు అర్థం చేసుకోవడం కొంచం కష్టంగానే ఉంది. విదేశీ వ్యవహారాల కమిటీ, రక్షణ కమిటీ, ఆర్థిక వ్యవహారాల కమిటీ అంటూ ఏర్పాటు చేసిన ఏ కమిటీలోనూ అంబేద్కర్ గారికి ప్రాతినిధ్యం ఇవ్వలేదు నాటి ప్రభుత్వ అధినేత. క్యాబినెట్ తర్వాత ఆర్థిక వ్యవహారాల కమిటీ లో నియమించిన, ప్రధాని ఇంగ్లాండ్ నించి తిరిగి రావడంతో మళ్ళా బయటకు పంపారు కమిటీ నుండి. కానీ తర్వాత అంబేద్కర్ గారి తో తిరిగి కమిటీలోకి తీసుకున్నారు. ఏనాడు అధికారం కోసం లేదా పదవుల కోసం అంబేద్కర్ గారు వెంపర్లాడలేదు. కేవలం ఆయనకీ ఆర్థిక శాఖ మీద ఉన్న పట్టు, మరియు తన సేవలు దేశం పునర్నిర్మాణంలో ఉపయోగపడతాయి అన్న ఉద్దేశ్యంతో అడిగారు. దీనికి మనం ఆయన చివరి దశలో రాసిన buddha and his dhamma పుస్తక ప్రచురణలో పడ్డ అష్టకష్టాలు చూస్తే అర్థం అవుతుంది. ఒకసారి అంబేద్కర్ గారి చూద్దాం. దాన్ని బట్టి మనం ఆయనకి ఉన్న కమిట్మెంట్ మరియు తెలివితేటలు విషయంలో ఒక అంచనా చెయ్యవచ్చు.అంబేద్కర్ గారు ఆసియా లో రెండు ప్రపంచ ప్రసిద్ధి చెందిన (కొలంబియా మరియు లండన్ స్కూల్ అఫ్ ఎకనామిక్స్ ) విశ్వవిద్యాలయాల నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన వ్యక్తులలో ఆయనే మొదటి వారు అనుకుంటాను. అలాగే ఆయన రాసిన పుస్తకం రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా రావడానికి పునాదులు వేసింది. మరి ఈయన్ని ఆర్థిక శాఖ పరిధిలో ఉన్న ఏ కమిటీలో దేనికి చేర్చుకోలేదు అంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. ఆయన కాశ్మీర్ మరియు రక్షణ విషయంలో మనం నాడు అనుసరించిన వ్యూహాల మీద కూడా తన అభిప్రాయలు హేతుబద్దంగా వెల్లడించారు. ఏ ప్రభుత్వ అధినేత కు అయినా ఇలాంటి తన చుట్టూ ఉండటం చాలా ముఖ్యం దేశాన్ని పునర్నిర్మాణం చేసే సమయంలో. కానీ ఎందుకు విస్మరించారు అనేది అర్థం కాదు. అలాగని ఆయన సేవలను వినియోగించుకోలేదు అని కాదు, రాజ్యాంగ నిర్మాణ బాధ్యత ఆయనకు అప్పగించారు, కానీ తనకు తానుగా తన qualifications చెప్పుకొని ఇంకా పని ఇవ్వండి అని అడిగిన ఎందుకు అంగీకారం తెలపలేదు అనేది అర్థం కానీ ప్రశ్న. నాకు కనిపించే కారణం ఆయన కాంగ్రెస్ తో చేసిన పోరాటం కావొచ్చు.

కానీ అంబేద్కర్ గారు అసంతృప్తి చెందారు కానీ నిర్ణయాన్ని ప్రశ్నించలేదు అందుకే మొదటి కారణం పూర్తిగా తన వ్యక్తిగతం అన్నారు. తిరిగి మనం విషయంలోకి వద్దాము. అంబేద్కర్ గారు తన రాజీనామా విషయంలో చెప్పిన రెండవ కారణం చూద్దాము. depressed_classes అంబేద్కర్ గారు ఒక విషయంలో ఏనాడు తన పంథా మార్చుకోలేదు. అది depressed classes విషయంలో. వారి న్యాయమైన హక్కుల విషయంలో ఎటువంటి రాజీకి పోలేదు. కానీ నేటి ప్రభుత్వాల లాగే నాటి ప్రభుత్వం వీరి విషయంలో సరిగా ప్రవర్తించలేదు. నెహ్రూ గారు untouchability ని పేదరిక సమస్యగా చూసారు తప్ప సామాజిక సమస్య కోణంలో చూడలేదు. ప్రభుత్వ అధినేత ఆలా ఉంటె దాదాపు సగం పైగా హిందూ orthodo నాయకులు ఉన్న క్యాబినెట్ ప్రవర్తన ఎలా ఉంటుందో ఊహించవచ్చు. మొదటిగా డ్రాఫ్ట్ చేసిన రాజ్యాంగంలో backward classes విషయంలో ఎటువంటి ఉంచలేదు. ఆ బాధ్యతను executive government కి అప్పగిస్తూ ప్రధాని ఒక కమీషన్ నియమించారు, కానీ రాజ్యాంగం ప్రవేశపెట్టి సంవత్సరం గడిచిన తర్వాత కూడా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు నాటి ప్రభుత్వం. ఈ విషయంలో ఆవేదన చెందిన అంబేద్కర్ గారు తీవ్రంగా ప్రభుత్వాన్ని ఆక్షేపించారు. ఏ ప్రభుత్వం అయినా సరే ప్రజల ప్రాధమిక హక్కుల విషయంలో పూర్తి బాధ్యత కలిగి ఉండాలి దానికి తగిన safe gaurds తీసుకోవాలి, కానీ నెహ్రూ ప్రభుత్వం విస్మరించింది.

ఆయన రాజ్యాంగంలో scheduled castes కోసం పొందుపరిచిన safe gaurds అయ్యాయి. అందుకే రాజీనామా చేసిన రోజు ఆయన అన్న మాట It is the same as before. The same old tyranny, the same old oppression, the same old discrimination which existed before, exists now, and perhaps in a worst form." పోనీ ఆ రోజు అంటే నేటికీ కూడా ఇదే పరిస్థితి. నాడు ముస్లింలకు ఇచ్చిన utmost protection ఏదైతే ఉందొ అది ఎందుకు షెడ్యూల్ కులాలకు కల్పించలేకపోతున్నారు అన్న ఆయన ప్రశ్న నేటికీ సజీవంగానే ఉంది. కాకుంటే ఒకటే తేడా, ఇప్పుడు ముస్లింలకు రక్షణ లేదు అంతే. అంతేకాదు సాక్షాత్తు హోమ్ మంత్రి, ఉద్యోగ కల్పనలో అంబేద్కర్ గారు చేసిన విమర్శ baseless గా కొట్టేశారు. 12.5 శాతం కల్పించారు అని అబద్దం చెప్పారు, ambedkar గారు సేకరించిన సమాచారంలో షెడ్యూల్ కులాలకు ఉద్యోగ కల్పన దాదాపు శూన్యం అని చెప్పుకోవచ్చు.

అంబేద్కర్ గారు తన జీవితాన్ని షెడ్యూల్ కులాల upliftment కోసం ధారపోశారు, తాను ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ మాత్రమే కాదు, న్యాయవాద పట్టా పొందిన ఒక intellectual తాను తలుచుకుంటే గొప్ప ఉద్యోగాలు చేసి ఉండొచ్చు తనకున్న తెలివితేటలతో, లేకుంటే కాంగ్రెస్ లో చేరి ఉంటె ఆయనకి ఉన్న అర్హతలకు పెద్ద పెద్ద పదవులే దక్కేవి. కానీ ఏనాడు తన స్వప్రయోజనాల కోసం తన విలువలను తాకట్టు పెట్టలేదు, సరికదా సాక్షాత్తు గాంధీ నే ప్రశ్నించారు. కాంగ్రెస్ షెడ్యూల్ కులాల విషయంలో చూపించే సవతి తల్లి ప్రేమ మీద నిప్పులు చెరిగారు. అలాంటి వ్యక్తి ఆ వర్గాల ప్రజలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని పదవి కోసం ఎందుకు అంటిపెట్టుకుంటారు నేటి నరం లేని నాయకుల లాగా. అంబేద్కర్ గారు రాజీనామా కి కారణం అయిన మూడవ కారణం ఒకసారి పరిశీలిద్దాం. అదే మన విదేశీ వ్యవహారాల విషయంలో. Foreign_Policy మన విదేశీ వ్యవహారాల విషయంలో అంబేద్కర్ గారు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఆయన Bismark eTÆTT Bernard Shaw ßq quotes ఉదహరిస్తూ ప్రసంగం చేశారు.

"politics is not a game of realizing the ideal. Politics is the game of the possible - Bismarkgood ideals are good but one must not forget that it is often dangerous to be too good - Bernard Shaw

మన విదేశీ వ్యవహారాల విషయంలో పైన చెప్పిన విషయాలకు పూర్తి స్థాయి వ్యతిరేఖ పద్దతిలో పోయారు మన దేశ నాయకులు. 1947–50 మధ్య మన దేశ బడ్జెట్లో దాదాపు 180 కోట్లు రక్షణ మీద పెడుతున్నాము నాటికి, ఆ రోజు మన ఆదాయం కేవలం 350 కోట్లు అంటే సగానికి పైగా రక్షణ శాఖ విషయంలో ఖర్చు చేస్తున్నాం. కారణం మనం నమ్మకమైన మిత్రులని పోగొట్టుకోవడం. దేశం స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అన్ని దేశాలు మన విషయంలో సంతోషంగా ఉన్నాయి, దేశం అభివృద్ధి వైపు పోవాలి అని కాంక్షించాయి. కానీ 2–3 సంవత్సరాలలోనే మనం ఆపదలో కలిసొచ్చే మిత్రులు లేకుండా చేసుకున్నాం. పారిశ్రామిక ప్రగతికి పెట్టాల్సిన నిధులు రక్షణ కి మళ్లించడంతో దేశంలో లక్షలాది మంది తిండికి నోచుకోవడం లేదు ఉపాధి లేకపోవడంతో. అంబేద్కర్ గారి మాటల్లో This colossal expenditure is the direct result of our foreign policy. We have to foot the whole of our Bill for our defence ourselves because we have no friends on which we can depend for help in any emergency that may arise

అంతే కాదు, పాకిస్థాన్ విషయంలో మన ఘర్షణ కాశ్మీర్ మరియు east bengalలో ఉన్న మన ప్రజల విషయంలో ఆందోళన ఈ రెండు కలిపి ఉద్రిక్త పరిస్థితులు కల్పించాయి నాడు. అంబేద్కర్ గారి దృష్టిలో కాశ్మీర్ కన్నా తూర్పు పాకిస్థాన్ విషయంలో మనం అప్రమత్తంగా ఉండాలి అనేది ఆయన వాదన. ఆయన భయాలు నిజంగానే 4–5 ఏళ్ళ తర్వాత ప్రారంభం అయ్యి దశాబ్దాల పాటు జరిగాయి. ఫలితం 10–30 లక్షల మంది మరణం. అదే విధంగా కాశ్మీర్ విషయంలో జమ్మూ, లడఖ్ ఉంచుకొని valley లో ముస్లింల నిర్ణయం పై ఆధారపడి మన దేశం వ్యవహరించమన్నారు. అప్పటికి ఉన్న డిమాండ్ plebiscite విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు అన్ని ప్రభుత్వాలు మరియు ప్రతి ఒక్కరు గుర్తు ఉంచుకోవాల్సిన ఒక మాటని ఆయన తన ప్రసంగంలో ఉటంకించారు. The issue on which we have been fighting most of the time is, who is in the right and who is in the wrong. The real issue to my mind is not who is right but what is right

కానీ ఇవ్వాల్టి ఎవ్వరు ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే దగ్గర కూర్చొని ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఎవ్వరు ఏది తప్పు ఏది ఒప్పు అనేది చూడటం లేదు. కాశ్మీర్ ని రాజకీయ అంశంలో చూస్తూ మానవీయ కోణం ఈ రోజుకి మర్చిపోతున్నాం. దాని ఫలితం 80 లక్షల మంది ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. సమస్య ని సరైన విధంగా పరిష్కారం చేయకుంటే అధినేతలు బాగానే ఉంటారు. నష్టపోయేది సామాన్య జనం. తూర్పు పాకిస్థాన్ విషయంలో మన అలసత్వం మారణహోమానికి దారి తీసింది. ఈ రోజుకి ఐక్యరాజ్య సమితి లో మనకు నమ్మకస్తులైన పెద్ద దేశాలు వేళ్ళ మీద లెక్క పెట్టుకోవచ్చు. మన రక్షణ బడ్జెట్ హద్దులు దాటిపోతుంది, కారణాలు మన విదేశాంగ విధానం. నా లాంటి వాడు సమస్య ను గుర్తించగలడు కానీ, అధికారంలో ఉన్న నాయకులు చుట్టూ ఉన్న తెలివైన అంబేద్కర్ గారి లాంటి వ్యక్తులని వాడుకుంటే సరైన పరిష్కారం లభించకున్న ఇంత ఉద్రిక్తత ఉండేది కాదేమో అనిపిస్తుంది.

cabinet_closed_door_decisions

అంబేద్కర్ గారు చెప్పిన నాలగవ కారణం, ఏ క్యాబినెట్ కమిటీ అయినా ఆ మంత్రిత్వ శాఖ పరిధిలో ల వెనకాల చర్చలు చేసి నిర్ణయాలు మిగిలిన సహచరులకు చెప్పకుండా తీసుకోవడమే కాదు, అది బెడిసి కొడితే అది అందరి బాధ్యత గా చూడటం భరించలేక పోయారు. ఇవ్వాళ రోజున అంటే వెన్నెముక లేని నాయకులు కానీ ఆయన ఆలా కాదు కదా, ఇష్టానికి నిర్ణయం రాత్రికి రాత్రి తీసుకుంటే చూస్తూ ఊరుకోను. అందుకే దాన్ని ఆయన impossible position అన్నారు అంబేద్కర్ గారు.

-మిగతా 6 లో

# అంబేద్కర్ ఒక దార్శనికుడు ఒక తత్వవేత్త.. ఒక ఆర్థిక వేత్త..

ఇక రాజీనామాకు ప్రధాన కారణం ‘ hindu code bill”. ఒకరకంగా ఇది ఆయన స్త్రీల అభ్యుదయం కోసం చేసిన ఒక గొప్ప ప్రయత్నం. అసలు ఈ బిల్లులో ఏముందో ఒక సారి చూద్దాం Hindu_Code_Bill

రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు పౌరులకు సమాన హక్కులు విషయం రాజ్యాంగంలో పొందు పరుస్తున్న సమయంలో అంబేద్కర్ గారి ఆలోచన హిందూ వివాహ చట్టాలు, మహిళలకు దక్కని హక్కులు, కుటుంబ వ్యవస్థ, సంప్రదాయాలు ఈ ప్రాథమిక హక్కుల విషయంలో equality సాధ్యం కాదు అన్న ఉద్దేశ్యంతో ఆయన హిందూ కోడ్ బిల్లు డ్రాఫ్టింగ్ కి పూనుకున్నారు. దాని ప్రధాన ఉద్దేశ్యాలు ఇక్కడ కొన్ని రాయడానికి ప్రయత్నం చేస్తాను.(తప్పులు ఏమన్నా ఉంటె కామెంట్స్ లో సరిదిద్దండి)

-అన్ని రకాల అంటే స్థిర చర ఆస్తి పై స్త్రీ కి హక్కు కలిగి ఉండటం

- ఈ ఆస్తి హక్కు పెళ్ళికి ముందు, పెళ్ళికి తర్వాత లేదా భర్తను కోల్పోయినా ఆ స్త్రీ కి భర్త మరియు తల్లితండ్రుల నించి సంక్రమించే ఆస్తిలో వాటా కలిగి ఉండటం

- పెళ్లి కానీ యువతికి ఆస్తిలో సగం వాటా, పెళ్లి అయిన స్త్రీకి పావు వంతు వాటా తల్లితండ్రుల ఆస్తిలో కలిగి ఉండటం

- స్త్రీ తనకు నచ్చని పెళ్లి నించి ధైర్యంగా బయటకు వచ్చి విడాకులు తీసుకునే హక్కు కలిగి ఉండటం

- స్త్రీ తనకు నచ్చిన పిల్లలను దత్తత కుల మతాలకు అతీతంగా తీసుకునే హక్కుని కలిగి ఉండటం

- guardianship విషయంలో స్త్రీలకు సంపూర్ణ స్వేచ్ఛ

- maintainence విషయంలో విడాకులు పొందిన స్త్రీలకు చెయ్యాల్సిన న్యాయం

ఇలాంటి ఒక 8 సెక్షన్స్ తో అంబేద్కర్ గారు చాలా comprehensive గా బిల్లు ని 1948 ఏప్రిల్ 9 న పార్లమెంటులో సెలక్షన్ కమిటీ ముందుకి ప్రవేశపెట్టారు. దీనికి పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు నెహ్రూ గారు. కానీ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన మరుక్షణం కాంగ్రెస్ హిందూ చాంధస నాయకుల సర్కస్ మొదలు అయింది. పటేల్, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, బాబు రాజేంద్రప్రసాద్ ఇలా ఒకరేమిటి హిందూ మహాసభ దగ్గర నించి అందరూ వ్యతిరేకించారు. బాబు రాజేంద్రప్రసాద్ అయితే ఏకంగా బెదిరింపులకు కూడా దిగారు. ఇక అక్కడ మొదలైన ఈ నాటకం 4 ఏళ్ళ పాటు సాగింది. 1948 ఆగష్టులో ఎజెండా ఐటెం గా వెళ్లిన ఈ బిల్లు మీద చర్చ 1949 ఫిబ్రవరి దాకా మొదలు కాలేదు అంటే అర్థం అవుతుంది మన నాయకుల చిత్తశుద్ధి స్త్రీల హక్కుల విషయంలో. ఆలా చర్చలు ప్రారంభం అయిన ఈ బిల్లు అదే సెషన్ లో చర్చ ముగించింది అంటే మనం పొరబడినట్టే. నాలుగు రోజులు ఫిబ్రవరి నెలలో, రెండు రోజులు మార్చ్ లో, ఒక రోజు మళ్ళా తిరిగి డిసెంబర్ లో జరిగింది. ఆలా 1949 గడిచిపోయింది ఈ బిల్లు బయటకు రాకుండానే. ఈ లోపు కొన్ని మార్పులు చెయ్యమన్నా చేశారు అంబేద్కర్ గారు. ఇదంతా ఆయన రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉండే చేశారు. 1950 లో అసలు చర్చ కు అనుమతించలేదు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

1951 లో ఫిబ్రవరి లో మూడు రోజుల చర్చ అనంతరం బిల్లు మళ్ళీ మూలన పడింది. తిరిగి సెప్టెంబర్ లో బిల్లుని మ్యారేజ్ మరియు విడాకుల విషయంలో వేరు చేయమన్న నెహ్రూ గారు, మరి కాంగ్రెస్ సంప్రదాయవాదుల బెదిరింపులకు బెదిరారో లేదా ఏకంగా ఎన్నికల్లో హిందూ ఓట్లు పోతాయి అనుకున్నారు ఏమో పూర్తిగా బిల్లుని ఉపసంహరించుకోమనడంతో అంబేద్కర్ గారు తీవ్ర నిరాశ మరియు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ బనారస్, అలీగఢ్ విద్యాలయం సంబందించిన బిల్లు, ప్రెస్ బిల్లు లాంటి వాటికి అనుమతి ఇచ్చారు కానీ దాదాపు సగం జనాభా కి మేలు చేసే ఒక చట్టం విషయంలో మాత్రం సరైన చర్చ చెయ్యడానికి కూడా సమయం దొరకలేదు అంటే వీళ్ళ చిత్తశుద్ధి మరియు హక్కుల పట్ల వీళ్ళకి ఉన్న నిబద్దత లేమి మనకు తెలుస్తుంది.

ఈ బిల్లు విషయంలో అంబేద్కర్ గారు అన్న మాటలు చూస్తే మనకు బాధ వెయ్యడం సహజం. In regard to this Bill, I have been made to go through the greatest mental torture. “. పార్టీ పరంగా సహకారం లేదు. ప్రధాని ఓటింగ్ అనుమతి ఇవ్వడంతో సర్కస్ మొదలు అవుతుంది అని తెలిసిన అంబేద్కర్ గారు అంగీకరించారు కానీ కనీస చర్చ కూడా సాధ్యపడలేదు. ఇదిగో ఇలాంటి కాంగ్రెస్ ఈ తిరోగమన భావజాలం దేశాన్ని ఇవ్వాళ సామాజిక సంస్కరణల విషయంలో కనీస మార్పులు కూడా చోటు చేసుకొనే అవకాశం లేకుండా చేసింది. ఇక RSS మరియు హిందూ మహాసభ అయితే నాలుగు ఆకులు ఎక్కువ నమిలి మింగాయి. ఆడవాళ్ల చేతిలో త్రిశూలాలు పెట్టి పార్లమెంటు ముందు మా ధర్మాన్ని నాశనం చేస్తున్నారు అని అంబేద్కర్ గారికి వ్యతిరేఖంగా ధర్నాలు, వాళ్ళ పత్రికల్లో దారుణాతి కార్టూన్స్ ఒకటేమిటి వీళ్ళ అరాచకాలు అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఒకటే విధంగా ఉంటాయి. ఇప్పుడంటే నెహ్రూ కి వ్యతిరేకంగా అంబేద్కర్ గారు కావాల్సి వచ్చారు కానీ వీళ్ళకి చిత్తశుద్ధి ఎక్కడిది. ఇన్ని జరుగుతున్న అంబేద్కర్ గారు రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ నుండి తప్పుకోలేదు. దేశానికి దిశా నిర్దేశం చేసే ఆ రాజ్యాంగ బాధ్యత నుండి ఆయన తప్పుకోదలుచుకోలేదు. అందుకే అది అమలులోకి వచ్చే వరకు వేచి ఉన్నారు. తర్వాత ప్రశ్నల పరంపర ప్రారంభం చేశారు. కానీ చిత్తశుద్ధి లేని వాగ్దానాలు, విషయంలో వీళ్ళ ప్రవర్తన, విదేశాంగ విధానంలో లొసుగులు, హిందూ కోడ్ బిల్లు విషయంలో జరిగిన అవమానాలు ఆయన్ని రాజీనామా వైపు నడిపించాయి. ఆయన ఆవేదన తన మాటల్లోనే

‹»To leave inequality between class and class, between sex and sex, which is the soul of Hindu Society untouched and to go on passing legislation relating to economic problems is to make a farce of our Constitution and to build a palace on a dung heap. This is the significance I attached to the Hindu Code. It is for its sake that I stayed on notwithstanding my differences. So if I have committed a wrong, it is in the hope of doing some good. Had I no ground for such a hope, for overcoming the obstructionist tactics of the opponents స్త్రీల కోసం ఇంత పోరాడిన అంబేద్కర్ గారి విషయంలో స్త్రీ వాద ఉద్యమాలు కానీ, స్త్రీల సంక్షేమం కోసం పని చేసే సంస్థలు కానీ అంబేద్కర్ గారిని ఎందుకు విస్మరిస్తున్నారో నాకు అర్థం కావటం లేదు. లింగ వివక్ష ఉండకూడదు అని gender equality కోసం ఒక మహా యుద్ధమే చేశారు ఆయన స్వాతంత్ర్యం తర్వాత కూడా. స్త్రేల హక్కుల కోసం పదవులు వదులుకున్నారు. ఒంటి చేత్తో పోరాటం నడిపారు. అలాంటి ఆయన్ని విస్మరించడం నాకు ఆశ్చర్యం కలుగుతుంది. అయినా ఈ వ్యవస్థలు 1980 వరకు రాజకీయ సామాజిక కోణాల్లో ఆయన్ని కనీసం గుర్తించలేదు. 80 ల చివర్లో ఆయన గురించిన కథనాలు పెరగడంతో సామాజిక స్పృహ కలగడంతో ఒక భారతరత్న ఇచ్చి గుర్తించాము అని చేతులు దులుపుకున్నారు. ఇక ఇప్పుడు అయితే ఏకంగా ఆయన బొమ్మనే వాడుకుంటున్నారు. ఒకరేమిటి అన్ని పార్టీల జనాలు. మరీ ఆయన బతికున్న రోజుల్లో ఎక్కడికి పోయింది ఈ రాజకీయ సంత. ఒక్కడికి ఆయన ఆశయాల పట్ల చిత్తశుద్ధి లేదు. కానీ ఆయన బొమ్మ ఓట్ల కోసం కావాలి. నేటి తరం ఈ రాజకీయ నాయకుల్లో ఇలాంటి commitment ఉన్న ఒక్కడు అన్నా వెతికిన కనపడరు.

అందుకే నేటి యువత అంతెందుకు ప్రజల్లోకి అంబేద్కర్ గారి రచనలు వెళ్ళాలి. విస్తృత చర్చ జరగాలి. ఆయన ఆశయాలు తెలియచెప్పాలి. ఆయన చెప్పిన “equality, liberty, fraternity” సరైన నిర్వచనాలు ప్రజలకు చేరవేయాలి. ఆయన నినాదం “educate agitate and organize హక్కుల ఉద్యమంలో ప్రధాన నినాదం కావాలి. అంబేద్కర్ గారు ఆశయ స్థాపన లేకుండా భారతదేశంలో సామాజిక విప్లవం సాధ్యం కాదు. అంబేద్కర్ ని చదవండి చదివించండి.

## మల్ రెడ్డి రంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.

**మహేశ్వరం, ప్రజాస్వేచ్ఛ**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కర్మనఘాట్ దేవాలయ వేద పండితుల చేత ఆయనకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్మన్ ఘాట్ దేవాలయ టెంపుల్ మాజీ ధర్మకర్త ఆనంద్ కుమార్ గౌడ్, తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలన్న, కిలా మైసమ్మ మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడిని సన్మానించిన ఉప్పేర్ ఉపాధ్యాయ బృందం

**-పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చదువుపై,పలు అంశాలపై పాటలతో - అవగాహన కల్పిస్తూ ఆకట్టుకున్న బిజ్వారం ఎస్.తిరుమలేష్**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రజాస్వేచ్ఛ**



సోమవారం ధరూర్ మండలంలోని ఉప్పేర్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల ఆహ్వాన కోరిక మేరకు గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత సామాజిక పలు అంశాలపై చైతన్యం అయ్యే విధంగా బిజ్వారం ఎస్.తిరుమలేష్ చక్కటి పాటలతో ఆకట్టుకొని అవగాహన కల్పించారు. అనంతరం బిజ్వారం తిరుమలేష్ ను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,జయరాజు,సంపత్ కుమార్, రాజ్యలక్ష్మి,రామకృష్ణ, జగదీష్,రాజేందర్, కలిసి శాలువతో సన్మానించారు.

## రేపటినుండి రెండో విడత రైతు భరోసా?

**ప్రజాస్వేచ్ఛ**

తెలంగాణ సర్కారు ఇటీవలే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. వాటిని వేర్వేరుగానే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయం తీసుకుంది. మండలానికి ఒక గ్రామం చొప్పున ముందుగా అర్హులు అందరికీ నాలుగు పథకాలు అందించాలని ప్రణాళికలు వేసుకుని సాధ్యం కాకపోవడంతో తేలికగా పూర్తయ్యే పథకాలను ముందుగా అమలు చేయాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. మిగిలిన వాటిని ఆ తర్వాతే పూర్తి చేయాలని నిర్ణయించి, జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. ఫిబ్రవరి తొలి వారంలో ప్రతి గ్రామానికి షెడ్యూల్ వేసి, వచ్చేనెల 31 వరకు అన్ని గ్రామాల్లోనూ పూర్తి చేయాలని ప్రణాళికలు వేసుకున్నారు. కానీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఒక్కో గ్రామంలో పథకం అమలు వంటి వాటితో సమయం వృథా అవుతుందని, దీంతో నాలుగు పథకాల అమలు అంత తేలికగా కావని అధికారులు భావిస్తున్నారు. ఈ కారణంతోనే ఆ నాలుగు పథకాల్లో తొలుత నేరుగా అర్హుల అకౌంట్లకు నిధులు జమ చేసే వాటిని పూర్తి చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇప్పటికే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన అర్హుల డేటా సర్కారు వద్ద స్పష్టంగా ఉంది. సాగుకు పనికిరాని భూము లు రెండున్నర లక్షల ఎకరాలుగా అధికారులు గుర్తించారు. ఆ తర్వాత ఆ సర్వే నంబర్లను బ్లాక్ చేశారు. ఆ తర్వాత మిగిలిన కోటి 50 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చేందుకు అధికారులు సర్కారుకు ప్రతిపాదనలు చేశారు. ముందుగా అనుకున్నట్లు ఒక్కో గ్రామానికి కాకుండా అప్పట్లో చెల్లించినట్లుగానే ఎకరాల చొప్పున విడతల వారీగా ఇవ్వాలని సర్కారు నిర్ణచించింది. ఇటీవల ఒక ఎకరా వరకు ఉన్న సుమారు 17 లక్షల మంది రైతులకు నిధులను జమ చేసింది ప్రభుత్వం. రేపు లేదా ఎల్లుండి ఫిబ్రవరి 10 లేదా 11న రెండు ఎకరాల వరకు ఉన్న వారికి ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వనుంది. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో సర్కారు భూములు లేని వ్యవసాయ కూలీల గణాంకాలను కూడా ప్రభుత్వం తేల్చి, వారి బ్యాంక్ ఖాతాల నంబర్లను సైతం తీసుకుంది. అర్హులకు ఏక కాలంలో నిధులు జమ చేయాలని నిర్ణయించింది. మరోవైపు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా జరగనుంది. ఆన్‌లైన్‌లో రేషన్ కార్డుల వివరాలను తాజాపర్చు తుంటారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# బిజినెస్

## ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్న పసిడి ధరలు..

దేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరకు రెక్కలు వచ్చాయి. ఇప్పటికే గరిష్టాల వద్దకు చేరిన బంగారం ధరలు సోమవారం ట్రేడింగ్‌లో మరింత పైకి ఎగబాకాయి. పది గ్రాముల బంగారం ధర 87 వేలను దాటేసి రికార్డు సృష్టించింది. పది గ్రాముల బంగారం ధర 87 వేల రూపాయలను దాటడం ఇదే ప్రథమం. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.350 పెరిగి రూ.79, 800కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.390 పెరిగి 87, 060కు చేరింది నిజానికి ఈ నెల ఒకటో తేదీ నుంచి బంగారం ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. పది గ్రాముల బంగారం ధర రూ.80 వేలు దాటిన తర్వాత చాలా తక్కువ కాలంలోనే రూ.87 వేలకు కూడా చేరుకుంది. భవిష్యత్తులో పది గ్రాముల బంగారం ధర లక్ష రూపాయలకు కూడా చేరవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 10న) దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి తెలుసుకుందాం..

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**



హైదరాబాద్‌లో రూ. 87, 060, రూ. 79, 800
విజయవాడలో రూ. 87, 060, రూ. 79, 800
ఢిల్లీలో రూ. 87, 210, రూ. 79, 950
ముంబైలో రూ. 87, 060, రూ. 79, 800
వడోదరలో రూ. 87, 110, రూ. 79, 850
కోల్‌కతాలో రూ. 87, 060, రూ. 79, 800
చెన్నైలో రూ. 87, 060, రూ. 79, 800
బెంగళూరులో రూ. 87, 060, రూ. 79, 800
కేరళలో రూ. 87, 060, రూ. 79, 800
పుణెలో రూ. 87, 060, రూ. 79, 800

## రూపాయి మరింత పతనం..



డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 415 పాయింట్ల నష్టంతో 77, 444 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది.

## ప్రపంచంలో బెస్ట్ ఎయిర్‌లైన్స్ ఇదే!

సాధారణంగా ఎక్కువ దూరాలు విమానంలో ప్రయాణం చేయాలంటే చాలా మంది ఇబ్బంది పడతారు. అన్ని గంటలు ఒకే చోట కదలకుండా కూర్చోవడం కష్టం అనేది అనుభవజ్ఞులు చెప్పే మాట. దీనికి తోడు సేవా లోపాలు కూడా విమాన ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతుంటాయి. ఫలితంగా నిత్యం నెట్టింట విమాన ప్రయాణికులు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. అయితే, ప్రయాణికుల సౌకర్యానికే పెద్ద పీట వేసిన ఓ ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం ప్రపంచంలో నెం.1గా నిలిచిందిసాధారణంగా



సౌకర్యవంతమైన విమాన ప్రయాణమంటే అనేక మందికి ఖతర్ ఎయిర్ వేస్ గుర్తొస్తుంది. అయితే, ఈసారి ఖతర్ ఎయిర్‌వేస్‌ను తలదన్ని కోరియన్ ఎయిర్ అనే ఎయిర్‌లైన్స్ నెం.1గా నిలిచింది. లాభాల కంటే ప్రయాణికుల సౌకర్యానికి తొలి ప్రాధాన్యం ఇచ్చిన కోరియన్ ఎయిర్‌ను ఈసారి తాము నెం.1గా ఎంపిక చేసినట్టు ఎయిర్‌లైన్ రేటింగ్స్.కామ్ సంస్థ అధికారి తెలిపారు.

# స్పోర్ట్స్

## నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు

**-గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది**
**-టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

ఇటీవల కాలంలో ఫామ్ లేమితో టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. వాటికి కటక్ వేదికగా ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేలో విధ్వంసకర సెంచరీ(119) చేసి సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తనపై వచ్చిన విమర్శలు, ఫామ్?పై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఇంగ్లాండ్?పై నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు. నా వర్క్?లో ఇదొక రోజు అంతే. నేను చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నాను. ఎలా ఆడాలో నాకు స్పష్టత ఉంది. ఒకటి లేదా రెండు ఇన్నింగ్స్ నా మనసును మార్చవు. మైదానంలో నేను అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం ముఖ్యం. నేను మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. కొన్నిసార్లు అది సాధ్యమవుతుంది. మరికొన్ని సార్లు సాధ్యం కాదు. గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది. ఇంకేమీ పట్టించుకోను. అయితే ప్రతిసారి ఎక్కువ పరుగులు సాధించడం అంత ఈజీ



కాదు' అని మ్యాచ్ అనంతరం రోహిత్ మాట్లాడాడు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు. భారత జట్టు తరఫున ఓపెనర్?గా దిగి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ రెండో ప్లేస్?లో నిలిచాడు. సచిన్ (15,335 పరుగులు)ను దాటేసి రోహిత్(15,404 రన్స్) సెకండ్ పొజిషన్ కు చేరుకున్నాడు. ఈ లిస్ట్?లో టాప్ లో వీరేంద్ర సెహ్వాగ్ (15,758) ఉన్నాడు. టీమ్ ఇండియా తరఫున 50 వన్డేలకు కెప్టెన్?గా వ్యవహరించాడు రోహిత్. ఇందులో కటక్?లో ఇంగ్లాండ్?పై టీమ్?ఇండియాను విజయ తీరాలను చేర్చడం వల్ల 36 విజయాలు రోహిత్ ఖాతాలో పడ్డాయి. దీంతో వన్డేల్లో కెప్టెన్?గా విజయాల్లో విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్(36)తో సమానంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, క్లైవ్ లాయిడ్ 39 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు. ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్?లో రోహిత్ శర్మ 7 సిక్సర్లు కొట్టాడు. దీంతో వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు (338) బాదిన రెండో బ్యాటర్?గా రికార్డుకెక్కాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(331)ను దాటేశాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

## రిషభ్ పంత్ బెంచ్‌కే పరిమితం..

**డగౌట్ లో ఎమోషనల్ అయిన పంత్**

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ప్రస్తుతం టీమిండియా వన్డే సిరీస్ ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ బరిలో దిగింది. అయితే ఈ సిరీస్ లోని తొలి రెండు వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తీసుకుంది మేనేజ్‌మెంట్. రిషభ్ పంత్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. దీంతో పంత్.. మ్యాచ్ జరిగే సమయంలో డగౌట్ లో ఎమోషనల్ అవుతూ కనిపించాడు!. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేఎల్ రాహుల్ కు వన్డే స్పెషలిస్ట్‌గా ప్రత్యేక పేరు ఉంది. వికెట్ల వెనక చురుగ్గా క్యాచులు పట్టుకోవడం, రనౌట్లు, స్టంపింగ్స్ చేయడం.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బ్యాటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఇప్పుడు



స్థానాలు మారుస్తూ అతడిపై ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతోన్న వన్డే సిరీస్ కోసం పంత్ ను పక్కనపెట్టి అతడిని ఎంపిక చేశారు. కానీ అతడు తొలి రెండు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ మ్యాచ్ లో కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. కటక్‌లో జరిగిన రెండో వన్డేలో 14 బంతులు ఎదుర్కొన్న అతడు.. 10 పరుగులే చేశాడు. మొత్తంగా 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే రెండో వన్డే మ్యాచ్ జరిగేటప్పుడు డగౌట్ లో కూర్చొన్న పంత్ కాస్త డల్ గా నిరుత్సాహంగా కనిపించాడు. కాస్త ఎమోషనల్ గానూ అనిపించాడు. మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి కూడా గురించి పంత్ గురించి స్పందిస్తూ జట్టు కూర్పు గురించి తాను ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఏదేమైనా వన్డేల్లో మంచి డీసెంట్ రికార్డు ఉన్న పంత్.. ఈ సిరీస్ కు ఎంపికకాకపోవడంపై అలా నిరాశగా కూర్చున్నాడని నెటిజన్లు అనుకుంటున్నారు. మరోవైపు కేఎల్ రాహుల్ విఫలమవ్వడంతో అతడిని ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన బౌలింగ్

**6 వికెట్లు పడగొట్టిన శార్దూల్**



ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.



## అమాయకపు చూపుతో ఆకట్టుకుంటున్న శ్రీలీల..



శ్రీలీల అతి చిన్న వయసులోనే స్టార్ స్టాండమ్ అందుకొని, స్టార్ హీరోల సరసన నటించే అవకాశం కొట్టేసింది. ముఖ్యంగా ఈ బ్యూటీ ధమాకా సినిమాతో మంచి పాపులారిటీ సొంతం చేసుకుందని చెప్పవచ్చు.ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు, డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక ఈ మూవీ తర్వాత శ్రీలీలకు సరైన బ్లాక్ బస్టర్ హిట్ రాలేదనే చెప్పవచ్చు.ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారు మతి పోగొడుతుంటుంది.తాజాగా ఈ చిన్నది అమాయకుపు చూపులతో కుర్రకారును ఆకట్టుకుంది. చాలా సింపుల్‌గా చూడటానికి ఎంతో అందంగా ఉంది ఈ ముద్దుగుమ్మ.వింటేజ్ లుక్‌లో చిన్న పిల్లలా, అమాయకపు చూపుతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ క్యూట్ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## నవంబర్ నుంచి దేవం-2 షూటింగ్ ప్రారంభం


ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.



## టైం వస్తేగానీ ఏదీ తెలియదు

### - కరీనాకపూర్

తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.





## చైతన్యను చూస్తుంటే గర్వంగా ఉంది

తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్థుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కట్టిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్ట్స్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492